ANDHRAJYOTHY

# ఆంధ్రజ్యోతి



5

జోగుళాంబ గద్వాల జిల్లా వార్తలు

ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 31.0 కనిష్ఠం : 23.0

బుధవారం 6 ఆగస్టు 2025




పోతుగంటి రాములు, భరత్ ప్రసాద్

# పోతుగంటికి.. ఇంటిపోరు?

## గువ్వల బీజేపీలో చేరితే ఇరువర్గాల మధ్య సమన్వయం కుదిరేనా?

విశ్వసనీయ నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో ఓ వెలుగు వెలిగిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పోతుగంటి రాములుకు మరోసారి సొంత పార్టీలోనే పోరు తప్పేలా లేదు... అప్పట్లో మారిన రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లో చేరిన ఆయనకు గువ్వల బాలరాజు రూపంలో సొంత పార్టీలోనే రాజకీయ పోటీ ఏర్పడింది. దీంతో తన తనయుడి భవిష్యత్ రాజకీయాలకు ఈ పరిణామాలు ఇబ్బంది కలిగిస్తాయని ఆయన బీజేపీలో చేరారు. తన కుమారుడు భరత్‌ను నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బరిలోదింపి గౌరవప్రదమైన ఓట్లను సాధించారు. తర్వాతి ఎన్నికలకు ఆ పోటీ ఉపయోగపడుతుందనుకుంటున్న తరుణంలో గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు. రాష్ట్రంలో ఏర్పడబోయే రాజకీయ పరిణామాలను ముందే ఆయన పసిగట్టి ఈ నిర్ణయం తీసుకున్నా రాములుకు మాత్రం మారో మారు ఇంటి పార్టీ పోరు తప్పదనే చర్చ మొదలైంది. ఈ పరిస్థితుల్లో ఎవరు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి..

- బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఇద్దరి మధ్య తరచూ విభేదాలు
- జడ్పీ పీఠం భరత్‌కు దక్కకపోవడానికి గువ్వల బాలరాజు కారణమనే ఆరోపణలు
- ఒకే పార్టీలో కొనసాగలేక రాములు పాతగూటి వైపు చూస్తారనే ప్రచారం
- కొత్త నాయకత్వం వస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు నేతలకు భరోసా



మహబూబ్‌నగర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : బీఆర్ఎస్‌కు అనూహ్యంగా రాజీనామా చేసిన ఆ పార్టీ నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కమలం జెండా ఎత్తుకునేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా అనుకున్న ప్రకారం బుధవారం కాషాయ కండువా కప్పుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ అమిత్‌షా అపాయింట్‌మెంట్ దొరక్కపోవడంతో శనివారం పార్టీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అధిష్ఠానం ఎంత సముదాయించేందుకు ప్రయత్నించినా ససేమిరా అన్న గువ్వల తన మనోగతాన్ని ఇప్పటికే పలువురు తన అనుచరుల వద్ద వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామం బీఆర్ఎస్ పార్టీలో కొంత అలజడి రేపగా ఆ పార్టీ ముఖ్య నేతలు స్పందించి కేడర్‌కు భరోసా ఇస్తున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావుతో మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావు నాయకుడు మారినంత మాత్రాన కేడర్ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, కొత్త నాయకత్వం త్వరలో వస్తుందని, వారితో కలిసి పనిచేయాలని సూచించినట్లు తెలుస్తోంది. అయితే కొత్త నాయకత్వం అంటే పార్టీలోనే ప్రస్తుతం కొనసాగుతున్న ఆ స్థాయి ఉన్న నేతకు అవకాశం కల్పిస్తారా లేక ఇతర పార్టీల నుంచి ఎవరినైనా తీసుకువచ్చి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారా అనేది త్వరలో తెలియనుంది. అయితే బాలరాజు

(మిగతా 6లో..)

# పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**



పెద్దమందడి పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెద్దమందడి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టర్ వనపర్తి జిల్లా పెద్దమందడి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. గత నెల పీహెచ్‌సీలో కేవలం ఒకే ఒక డెలివరీ జరిగినట్లు తెలుసుకున్న కలెక్టర్ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సురక్షితమైన ప్రసవాలు చేస్తారన్న విషయంపై ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకాన్ని పొందాలని సూచించారు. జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు చేయాలని సూచించారు. అనంతరం పెద్దమందడి మండలంలోని హాకా ఫార్మర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, తహసీల్దార్ సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మంజుల, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ బీఎం సంతోష్, చిత్రంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# మహిళల అభ్యున్నతికి కృషి

- గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్
- మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి : ఎమ్మెల్యే

గద్వాలటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక పురోగతి కోసం పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటుతో పాటు మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసేందుకు సిద్ధపడిందన్నారు. ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ 53 మహిళా సంఘాలకు రూ.7.87 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు.

అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గద్వాల మండలానికి 1,587 కొత్త రేషన్‌కార్డులు మంజూరు కాగా, 4,877 మంది పేర్లను కొత్తగా కార్డుల్లో నమోదు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాల చెక్కును, లబ్ధిదారులకు రేషన్‌కార్డుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, నాయకులు భాస్కర్, బాబర్ ఉన్నారు.

# నో సిగ్నల్

- బీఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయం
- పనిచేయని ఫైబర్ నెట్, వినిపించని సంభాషణ




బ్రహ్మగిరిలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం

6

# దుందుభీవాగులో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

**సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు**

కల్వకుర్తి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి):దుందుభీ వాగులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు, స్థానికుల కథనం ప్రకారం.. కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు లింగాల నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులతో బయల్దేరింది. ఈ క్రమంలో రఘుపతిపేట-రామగిరి మధ్య దుందుభీ వాగు దాటుతుండగా అదుపు తప్పి ఒకవైపు ఒరిగింది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ఆర్టీసీ డీఎం సుభాషిని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చివరకు ఎక్స్‌కవేటర్ సహాయంతో బస్సును రోడ్డుపైకి తీసుకువచ్చారు. వాగులో రోడ్డుకు ఇరువైపుల సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాగుకు ఇరువైపుల రక్షణ గోడలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వాగులో నుంచి ఆర్టీసీ బస్సును బయటకు లాగుతున్న ఎక్స్‌కవేటర్

# అర్ధాంతరంగా నిలిచిన 'యువ వికాసం'

- సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత
- పథకం మళ్లీ ఎప్పుడు అమలు చేస్తారో చెప్పని ప్రభుత్వం



6

# ఎర్ర బారిన తెల్లబంగారం

- నల్లరేగడి నేలలో ఎదగని పత్తి మొక్కలు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు



తాడూరు మండలంలో నల్లరేగడి భూముల్లో అధిక తేమతో చనిపోతున్న పత్తి మొక్కలు

7

# అపరిశుభ్రతపై ఆగ్రహం

- డిప్యూటీ వార్డెన్‌కు మెమో జారీ
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా
- జ్యోతిరావు పూలే కళాశాల ఆకస్మిక తనిఖీ

6

# సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి

7

# వైభవంగా బోనాలు





బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, గ్రామస్థులు

అచ్చంపేట టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పాత పోచమ్మ బోనాలను వైభవంగా జరుపుకొన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బజారులోని ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, మొలకల తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ, మునిసిపల్ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్లిక్.. క్లిక్..




# మేత దొరికింది..

'అబ్బా బాగా ఆకలేస్తోంది. మేతకు ఎక్కడికి వెళ్లాలి. దూరం వెళ్లాలంటే ఓపిక లేదు. ఇక్కడే ఎక్కడో ఒక చెరువులో వేచిచూద్దాం' అని ఒక పక్షి మంగళవారం వనపర్తి పట్టణంలోని రాజనగరం శివారులో ఉన్న అమ్మ చెరువుకు వేటకు బయలుదేరింది. ఆకలితో ఓపికలేని ఆ పక్షి నీటి ఒడ్డున చేప పిల్లల కోసం వేచి చూస్తోంది. ఒకటి రెండు సార్లు చెపపిల్లలు చిక్కినట్లే చిక్కి తప్పిపోయాయి. చివరికి ఒక చేప పిల్ల చిక్కడంతో అబ్బా చేప చిక్కింది అనే సంతోషంతో చేపపిల్లను తింటున్న పక్షి దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో బంధించింది.. (ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ వనపర్తి)

# వలలో 'మలుగు మియా'

**- మత్స్యకారుడికి అరుదైన చేప లభ్యం**



పెంచికలపాడు గ్రామంలో మత్స్యకారునికి లభించిన మలుగు మియా చేప

పెబ్బేరు రూరల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదిలో చేపల వేటకు వెళ్లిన వ్యక్తికి అరుదైన చేప లభించింది. వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలంలోని పెంచికలపాడుకు చెందిన శంకరయ్య మంగళవారం కృష్ణా నదిలో చేపల వేటకు వెళ్లాడు. నదిలో వల వేయగా మలుగు మియా అనే అరుదైన చేప చిక్కింది. అది ఐదు ఫీట్ల పొడవు, 8 కిలోల బరువు ఉన్నట్లు అతడు తెలిపాడు.

# నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మొదట అన్ని పోలీస్ స్టేషన్ల పని తీరును అడిగి తెలుసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయని తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డీఎస్పీ, సీఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్లలో నమోదైన వివిధ రకాల కేసుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తు సంబంధిత ఎస్ఐలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలన్నారు. గణేశ్ వేడుకల్లో శాంతిభద్రతల సమస్య రానివ్వొద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట ఇన్‌చార్జి సీఐ నరేష్, ఆత్మకూరు సీఐ శివ కుమార్, సీసీఎస్ సీఐ తదితరులు ఉన్నారు.

# అపరిశుభ్రతపై ఆగ్రహం

- డిప్యూటీ వార్డెన్‌కు మెమో జారీ
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా
- జ్యోతిరావు పూలే కళాశాల ఆకస్మిక తనిఖీ



జ్యోతిరావుపూలే కళాశాలలో వంట గదులు, పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధికారి రమాకాంత్, జిల్లా న్యాయ సేవాధికారి నసీంసుల్తానా, డీఈవో రమేష్‌కుమార్

కందనూలు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : కళాశాలలో వంట గదులు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను బీసీ వెల్ఫేర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రశాంతి, డీఈవో రమేశ్‌కుమార్‌లతో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి, విద్యార్థినుల కోసం వండిన ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాల ని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ ప్రభు త్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నా పరిసరాలు అపరి శుభ్రంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కోఆ ర్డినేటర్ ప్రశాంతి అక్కడికక్కడే డిప్యూటీ వార్డెన్ ప్రశాంతికి మెమో జారీ చేశారు. అనంతరం బిజినేపల్లిలో బీసీ సంక్షేమ హాస్టల్ బాలి కల కస్తూర్బా పాఠశాలల వంట గదులను, పరిసరాలను పరిశీలిం చారు. విద్యాబోధన, భోజనం, వసతులు తదితర వివరాలను అధి కారులు, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. మెనూ తప్పనిసరి గా అమలు చేయాలని ఆదేశించారు.

# నో సిగ్నల్

- బీఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయం
- పనిచేయని ఫైబర్ నెట్, వినిపించని సంభాషణ

బ్రహ్మగిరి, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలోని బ్రహ్మగిరి, వటు వర్లపల్లి గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఆయా గ్రామాల్లో ఎక్కువ మంది బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఫోన్లనే వినియోగిస్తున్నారు. కానీ సిగ్నల్ అందక ఫోన్లు పని చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. సమస్యను పరిష్కరించాలని గతంలో బీఎస్ఎన్ఎల్ అధి కారులను గ్రామస్థులు, ఉద్యోగులు ఫిర్యాదు చేసినా, ఫలితం లేకపోయింది. బ్రహ్మగిరిలో 30 సంవత్సరాల క్రితం సెల్ టవర్ ఏర్పాటు చేశారు. దాని నిర్వహణ నంద్యాల జిల్లా, సున్నిపెంట అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోంది. వటువర్లపల్లిలో ఉన్న టవర్ అచ్చంపే ట ఎక్స్‌చేంజ్ పరిధిలో ఉంది. ఇక్కడ విద్యుత్ సరఫరా ఉన్నప్పుడు మాత్రమే సిగ్నల్ పని చేస్తుంది. రెండు సంవత్సరాల క్రితం సెల్ టవర్ బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. జనరేటర్ ఉన్నప్పటికీ ని ర్వహణాలో పంతో అది పని చేయడం లేదు. బ్రహ్మగిరిలోని జెన్ కో కాలనీలో సిగ్నళ్లు అందక సెల్‌ఫోన్లు పని చేయడం లేదని ఉ ద్యోగులు చెప్తున్నారు. వేల రూపాయలు పెట్టి ఫైబర్ నెట్ కనెక్షన్ తీసుకున్నా ఫలితం లేదని అంటున్నారు. ఇక్కడి బ్యాంకు, పోస్టాఫీ స్, సెన్‌కో కార్యాలయాల్లో పనులు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌పైనే ఆ ధారపడి కొన సాగుతున్నాయి. సిగ్నళ్లు సరిగా అందకపోవడంతో ఆయా కార్యాలయాల్లో సేవలకు అంతరాయం కలుగుతోంది. దీం తో పాటు శ్రీశైల క్షేత్రానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందులు ఎదు రవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరి ష్కరించాలని బ్రహ్మగిరి, పాతాళగంగ, కృష్ణగిరి వటువర్లపల్లి, సార్ల పల్లి, కుడిచింతలబావి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. బ్రహ్మగి రి సెల్ టవర్, ఫైబర్ నెట్‌లో సాంకేతిక సమసలున్నాయని సు న్నిపెంట జూనియర్ టెలికాం ఆఫీసర్ రమణ తెలిపారు. సమస్య లను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. నాగర్‌కర్నూల్ - శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న అన్ని టవర్లను 4జీగా మారు స్తున్నామని బీఎస్ఎన్ఎల్ జిల్లా అధికారులు తెలిపారు. త్వరలోనే వటువర్లపల్లిలో 4జీ నెట్‌వర్క్ ఏర్పాటు చేసి మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ బీఎం సంతోష్
- బాలికల వసతిగృహం ఆకస్మిక తనిఖీ



విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి వసతి గృహాల్లో తలెత్తే సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. పట్టణంలోని కళాశాల బీసీ బాలికల వసతి గృహాన్ని మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఎదురైన సమస్యలపై విద్యార్థినులు రెండు రోజుల క్రితం ఆందోళనకు దిగిన నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా హాస్టల్‌కు వెళ్లి పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురు విద్యార్థినులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతీనెల కమిటీ అనుమతితోనే ఆహారం సరఫరా చేయాలన్నారు. హాస్టల్ వార్డెన్‌పై వచ్చిన ఫిర్యాదులపై తక్షణ విచారణ చేసి నివేదిక ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని కలెక్టర్ విద్యార్థునులకు తెలిపారు.

# ఆన్‌లైన్ ద్వారా వ్యాపార లైసెన్స్ పొందాలి

- అలంపూర్ మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు



లైసెన్సును అందజేస్తున్న కమిషనర్

అలంపూర్ ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అలంపూర్ మునిసిపాలిటీ పరిధిలో వ్యాపార లైసెన్స్‌ల జారీ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా మొదలైందని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న లైసెన్స్‌ను వ్యాపారులకు మంగళవారం మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీరాములు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని వ్యాపారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని వ్యాపార లైసెన్సులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి, నారాయణ, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా నిలిచిన యువ వికాసం



- నిలిచిపోయిన యువ వికాసం పథకం
- సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత
- మళ్లీ ఎప్పుడు ఇస్తారో చెప్పని ప్రభుత్వం

వనపర్తి రాజీవ్ చౌరస్తా, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన యువతకు సబ్సిడీ రుణాలు అందించి వారికి స్వయం ఉపాధి మార్గాలను చూపించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కోసం వనపర్తి జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాల కోసం ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పుడు అప్పుడు అంటూ చివరికి ఈ పథకం ఊసే వినిపించకుండా పోయింది. నిరుపేద యువత మాత్రం ప్రభుత్వ సహాయం కోసం ఆశగా ఎదురు చూస్తోంది.

### వేల సంఖ్యలో దరఖాస్తులు

రోజు రోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రమవ్వడంతో నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం ఏ చిన్న మార్గం కనిపించినా వదులుకోవడం లేదు. అందుకే రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని సొంత యూనిట్లు నెలకొల్పి స్వయం ఉపాధి పొందాలనుకున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందిస్తున్న ఆశతో వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో జిల్లాలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువత 6,185 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్టీలు 2,677 మంది, మైనార్టీలు 2,174 మంది, వెనుకబడిన తరగతులకు చెందిన యువత అధిక సంఖ్యలో 17,302 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా రాజీవ్ యువ వికాసం కోసం 28,338 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులన్నింటిని ఎంపీడీవో ఆఫీసులో అప్పజెప్పగా, వారు పరిశీలించి బ్యాంకర్లకు పంపించారు. బ్యాంకర్లు మాత్రం దరఖాస్తుదారుల్లో చాలామందిని సిబిల్ స్కోరు ట్రాక్ రికార్డుల పేర్లతో వెనక్కి నెట్టేశారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా, బ్యాంకులలో ట్రాక్ రికార్డు సరిగ్గా లేకున్నా వారికి లోన్లు ఇచ్చే ప్రసక్తే లేదని లబ్ధిదారులకు బ్యాంకర్లు తేల్చి చెప్పారు. ప్రభుత్వం పెద్దలు ఈ అంశంపై అప్పట్లో స్పందిస్తూ రాజీవ్ యువ వికాసం పథకం ఇవ్వడానికి సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు అవసరం లేదని చెప్పినప్పటికీ బ్యాంకర్లు మాత్రం తాము అనుకున్నదే చేసేశారు. దీంతో సబ్సిడీ రుణాలపై ఆశలు పెట్టుకున్న చాలా మంది నిరుపేద యువత ఆశలు గల్లంతైపోయాయి.

### ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు

దాదాపుగా ఎంపిక ప్రక్రియ పూర్తయినప్పటికీ, రుణాల వితరణలో జాప్యం జరుగుతోంది. వాస్తవానికి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన మొదటి విడతగా లబ్ధిదారులకు చెక్కులు అందించాలని ప్రభుత్వం అనుకున్నది. కానీ లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని కారణం చెబుతూ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తాం అంటూ లీకులు వినిపించడమే తప్ప ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన మాత్రం రాలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల ముందు రాజు యువ వికాసం పథకం లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. ఈ పథకం అమలుపై ఆశలు పెట్టుకున్న యువత మాత్రం వేయికళ్లతో ఎదురుచూస్తున్నది. ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందితే సొంత వ్యాపారం ప్రారంభించాలని నిరుద్యోగ యువత కలలు కంటున్నది.

### సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు నిబంధనలు తొలగించాలి

ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంతో సబ్సిడీ రుణాలు అందిస్తామని చెప్పగానే ఎలాంటి ఉపాధి లేని నిరుపేద యువతీ యువకులు ఈ పథకంపై చాలా ఆశలు పెట్టుకున్నామని చెబుతున్నారు. కానీ బ్యాంకర్లు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు వంటి అంశాలను తెరపైకి తెచ్చి తమ ఆశలపై నీళ్లు చల్లారని అంటున్నారు. ఈ పథకం అమలుకు సిబిల్ స్కోర్ అవసరం లేదని, ప్రభుత్వం వంతుకు ఒక ప్రకటన చేసి వదిలేసిందని వాపోతున్నారు. అయినా సంక్షేమ పథకాలకు ఎప్పుడూ లేని విధంగా కొత్తగా ఇలాంటి నిబంధనలు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు వంటివి నిరుపేదలు మెయింటెన్ చేయడం అంత సులువు కాదంటున్నారు. ఇలాంటి కఠిన నిబంధనలు తొలగించకుంటే ఈ పథకానికి ఆర్థికంగా బలంగా ఉన్నవారే అర్హులవుతారని వాపోతున్నారు. నిరుపేద యువకులకు ఈ పథకంతో లాభం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడు లేనివిధంగా తెచ్చిన ఈ నిబంధనలు తొలగించి నిరుపేద యువతకు రుణాలు ఇవ్వాలని కోరుతున్నారు. .




జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, వనపర్తి

# పోతుగంటికి ఇంటిపోరు?

( 5వ పేజీ తరువాయి )

రాజీనామాతో బీఆర్‌ఎస్‌కు ప్రస్తుతం నాయకత్వం అవసరమవుతున్న వేళ నియోజకవర్గంలో మాజీ ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ తిరిగి బీఆర్‌ఎస్‌లోకి వస్తారా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతానికి పార్టీకి బాలరాజు మాత్రమే రాజీనామా చేయగా ఆయన వెంట నడిచిన ఇద్దరు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. మిగతావారు బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నారు. మంగళవారం రైతు సమితి మాజీ అధ్యక్షుడు పోకల మనోహర్ ఆధ్వర్యంలో కొందరు నాయకులు సమావేశమై తాజా పరిస్థితులు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చలు జరిపారు. బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతామని స్పష్టం చేస్తున్నారు.

### ఇద్దరికీ పొసుగుతుందా?

మాజీ ఎంపీ రాములు సుదీర్ఘకాలంగా అచ్చంపేట రాజకీయాల్లో ఉన్నారు. 1994లో తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన రాములు మూడుసార్లు అచ్చంపేట నుంచి ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా పనిచేశారు. 2019లో బీఆర్‌ఎస్ నుంచి ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. గువ్వల బాలరాజు 2006 నుంచి అచ్చంపేట నియోజకవర్గ రాజకీయాల్లో ఉండగా 2014, 2018 ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలిచి ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. 2014కు ముందు వీరు వేరువేరు పార్టీల్లో ఉన్నారు. తర్వాత రాములు బీఆర్‌ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి ఇరువర్గాల మధ్య విభేదాలు బహిరంగ వేదికలపైనే కనిపించాయి. సమావేశాలు నిర్వహించడం, ఫ్లెక్సీల ఏర్పాటు సమయంలో గొడవలు తదితర వివాదాలు చాలానే నెలకొన్నాయి. గువ్వలకు బీఆర్ఎస్ అధిష్ఠానం మద్దతు పూర్తిగా ఉండటంతో అప్పట్లో ఆయన మాట ఎక్కువగా చెల్లుబాటు అయ్యింది. ఎంపీ అయిన తర్వాత కూడా వివాదాలు తొలగిపోలేదు. నాగర్‌కర్నూలు జడ్పీ ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయి ఉండగా కల్వకుర్తి నుంచి జడ్పీటీసీ సభ్యునిగా గెలిచిన రాములు కుమారుడు భరత్ చైర్మన్ పదవిని ఆశించారు. మొదటిసారి సీనియర్ నాయకులనే కారణంతో తెల్కపల్లి జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతికి అవకాశం ఇవ్వగా తర్వాత ఆమె ముగ్గురు పిల్లలు ఉన్నారనే కారణంతో అనర్హతకు గురయ్యారు. రెండోసారైనా తమకు అవకాశం వస్తుందని ఆశించినా జడ్చర్ల నియోజకవర్గంలో ఉర్కొండ జడ్పీటీసీ సభ్యురాలు శాంతకుమారికి అవకాశం దక్కింది. అయితే ఈ రెండుసార్లు భరత్‌కు జడ్పీ చైర్మన్ పీఠం దక్కకుండా గువ్వల బాలరాజు పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విభేదాలన్నింటి నడుమ గువ్వల బాలరాజు బీజేపీలో చేరిన తర్వాత ఇద్దరికీ పొసుగుతుందా అనే సందేహాలు వస్తున్నాయి.

### పాత గూటికి చేరుతారా ?

2019 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన రాములు భారీ మెజారిటీతో ఎంపీగా గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ తరఫున పనిచేశారు. అయితే పార్లమెంట్ ఎన్నికల ముందు తనకు టిక్కెట్ ఇవ్వరనే అభిప్రాయానికి వచ్చిన రాములు తన కుమారుడితో పాటు బీజేపీలో చేరారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థిగా తన కుమారుడు భరత్‌కు బీజేపీ టిక్కెట్ తెచ్చుకున్నారు. ఆ ఎన్నికల్లో బీజేపీ గాలి వీయడంతో కొత్త వ్యక్తి అయినప్పటికీ భారీగా ఓట్లను సంపాదించుకొని రెండోస్థానంలో నిలిచారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. ఇప్పుడు గువ్వల బీజేపీలో చేరుతుండటంతో అచ్చంపేటలో ఇరువర్గాల మధ్య ఎలాంటి సయోధ్య కుదురుతుందా అనే సందేహాలు నెలకొన్నాయి. ఒకరు ఎమ్మెల్యే, మరొకరు ఎంపీ స్థానానికి సయోధ్య కుదిరితే పర్వాలేదు కానీ అలా కుదరని పక్షంలో వివాదం నెలకొనే పరిస్థితి ఉంది. మరోవైపు బీఆర్‌ఎస్‌లో నాయకత్వం లేకపోవడంతో రాములు పాతగూటికి చేరతారా అనే చర్చ జరుగుతోంది. రాములుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న పోకల మనోహర్‌లాంటి వారు ఇంకా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నారు. వారు గువ్వల వెంట బీజేపీలోకి వెళ్లలేదు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్‌లో రాములు ఘర్ వాపసీ జరిగేందుకు చాలా అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకే పార్టీలో ఉన్నట్లయితే ఒకవేళ విలీనం లేదా పొత్తు బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య కుదిరితే ఒకరికి ఎంపీ, ఒకరికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పవచ్చు వేర్వేరు పార్టీల్లో ఉంటే విలీనం లేదా పొత్తు పెట్టుకున్నా ఇరువర్గాలను సమన్వయం చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

# సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి



పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణపై తాడూరు మండలం తుమ్మలసూగురు గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి

తాడూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూరు మండలంలోని తుమ్మలసూగురు గ్రామ శివారులో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. పాలెం కృషి విజ్ఞాన కేంద్రం, రావేఫ్ విద్యార్థులతో కలిసి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, వరి పంటల్లో రసం పీల్చు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. దీంతో పంట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. చీడపీడల నుంచి పంటలను రక్షించుకునేందుకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు.

పచ్చ పురుగు, రసం పీల్చు పురుగులు, క్రిమికీటకాల బారి నుంచి పంటలను కాపాడుకుంటే అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శైల, రావేఫ్ విద్యార్థులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు తగ్గిన వరద

- శ్రీశైలం ప్రాజెక్టుకు 77 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

గద్వాల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి వరదలు తగ్గిపోవడంతో ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో తగ్గిపోయింది. మంగళవారం శ్రీశైలం ప్రాజెక్టుకు 77 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వచ్చిచేరుతుంది. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 66,225 క్యూసెక్కులు, హంద్రినీవా సుజల స్రవంతికి 3,225, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 2,400, పోతిరెడ్డిపాడుకు 35 వేల క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోతున్నది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 196.11 టీఎంసీలకు చేరింది. ఆల్మటికి 48 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 10,500 క్యూసెక్కులు నారాయణపూర్‌కు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 11 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 3 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో ఉన్నది. జూరాల ప్రాజెక్టుకు 29,900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 37,997 క్యూసెక్కులను శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. సుంకేసుల బ్యారేజీకి 18 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 17,380 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉన్నది.

# ఆరేళ్ల చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స

వనస్థలిపురం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : హృదయ సంబంధ సమస్యతో బాధపడుతున్న ఆరేళ్ల చిన్నారికి వనస్థలిపురంలోని లాలిత్యం ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు. ఆస్పత్రి వైద్యులు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం లింగాల గ్రామానికి చెందిన కావేటి ప్రశాంత్ కూతురు భవ్యశ్రీ (6) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఆమెను నగరంలోని పలు ఆస్పత్రులతో పాటు లాలిత్యం ఆస్పత్రికి తీసుకొచ్చాడు. చిన్నారిని పరీక్షించిన వైద్యులు భవ్యశ్రీకి పుట్టుకతోనే గుండెకు రంధ్రం ఉందని చెప్పారు. నామ మాత్రపు ఖర్చుతో, అత్యాధునిక వైద్య పరికరాలతో భవ్యశ్రీకి డివైస్ క్లోజర్ సర్జరీ చేసి గుండెకు పడిన రంధ్రాన్ని మూసివేశారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారు. తమ కూతురిని కాపాడిన వైద్యులకు ప్రశాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

# అయ్యప్పకు అంకురార్పణ పూజలు

గద్వాల టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పాతహౌసింగ్ బోర్డు కాలనీ అయ్యప్పస్వామి ఆలయంలో నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా తొలిరోజు మంగళవారం అంకురార్పణ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, మండప పూజ, నవగ్రహాల విగ్రహాల జలాధివాసం, ధాన్యాదివాసం కార్యక్రమాలను సంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హిమబిందు, తిరుమల త్యాగరాజు, ఈశ్వరమ్మ, సోనిశ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు.

# అమిత్‌షాకు అభినందనలు తెలిపిన ఎంపీ డీకే అరుణ



కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసిన పాలమూరు ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ విద్యా విభాగం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : దేశంలోనే అత్యంత ఎక్కువ కాలం హోం మంత్రిగా పనిచేసి అమిత్‌షా కొత్త రికార్డు నమోదు చేశారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో అమిత్‌షాను కలిసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆయన 2019 నుంచి ఇప్పటి వరకు 2,258 రోజులు కేంద్ర హోమంత్రిగా కొనసాగినట్లు ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎల్‌కే అద్వానీ 2,256 రోజులు హోం మంత్రిగా ఉన్నట్లు చెప్పారు. అమిత్‌షా హోం మం త్రిగా కొనసాగిన కాలంలో కీలక బిల్లులకు ఆమోదం లభించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు నుంచి, అంతర్గత భద్రతపై నిర్ణయాత్మక చర్యల వరకు ఆయన నాయ కత్వం అభినందనియమని తెలిపారు. .

# అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- అథ్లెటిక్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్రకుమార్
- సౌత్‌జోన్ టోర్నీలో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు



పతకాలు సాధించిన క్రీడాకారులతో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షుడు రాజేంద్రకుమార్ తదితరులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లా క్రీడాకారులు అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అథ్లెటిక్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేంద్రకుమార్ అన్నారు. వరంగల్‌లో ఈనెల 2, 4 తేదీల్లో నిర్వహించిన సౌత్‌జోన్ అండర్-14, 16, 18, 20 అథ్లెటిక్స్ టోర్నీలో జిల్లా క్రీడాకారులు 6 బంగారు, 6 వెండి, 3 కాంస్య పతకాలు, బాలుర విభాగంలో ఓవరాల్ చాంపియన్ సాధించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా రాజేంద్రకుమార్ మాట్లాడు తూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. గుర్తింపు ఉన్న క్రీడలను ఎంపిక చేసుకొని రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర, కోశాధికారి ఆనంద్‌కుమార్, సీనియర్ క్రీడాకారులు రమేష్‌బాబు, శ్రీనివాసులు, కోచ్ సునీల్ పాల్గొన్నారు.

# గద్వాలలో యూఎస్‌పీసీ నేతల ధర్నా

- ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం



ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

గద్వాల సర్కిల్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఏళ్లతరబడి నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గద్వాలలోని పాతబస్టాండ్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) నేతలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బొత్తిగా విద్యా వ్యవస్థను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఉపాధ్యాయ, విద్యా రంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ఇదే అదనుగా భావించి తామున్నామంటూ ఎన్నికల సమయంలో ఊకదంపుడు మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను ఏమాత్రం పట్టించుకోకుండా బీఆర్‌ఎస్ దారిలోనే నడుస్తోందని చురకంటించారు. ఉపాధ్యాయ, విద్యారంగాన్ని అణగదొక్కిన గత ప్రభుత్వాన్ని అనుసరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పీఆర్‌సీ అమలు, 5 పెండింగ్ డీఏల చెల్లింపు, విశ్రాంత ఉద్యోగుల బెనిఫిట్స్‌లతో పాటు అధ్యాపకుల పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటా, సీపీఎస్ రద్దుతో ఓపీఎస్ పునరుద్ధరణ, ఏకీకృత సర్వీసు అమలు, జీవో 317 ద్వారా స్థానికతను కోల్పోయిన వారి సమస్య పరిష్కారం తదితర అంశాలపై ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ధర్నాను కమిటీ నేతలు, ఉపాధ్యాయులు, బాధ్యులు విజయవంతం చేయాలని కోరారు. ధర్నాకు పలువురు అఖిల పక్ష రాజకీయ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం 31 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు అందజేశారు. కార్యక్రమం లో కమిటీ నేతలు ప్రభాకర్‌శాస్త్రి, రమేష్, గోపాల్, ఉదయ్‌కిరణ్, మోహన్, ప్రభాకర్, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

గద్వాల క్రైం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : జూరాల కాలువలో పడి గల్లంతైన ఓ వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లాకు చెందిన పెంచలయ్య (50) జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వన మూలికలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి తాయమ్మ గుడి సమీపంలోని జూరాల కాలువలో స్నానం చేసేందుకు వెళ్లాడు. కాలువలో దిగుతుండగా జారిపడి నీటిలో కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక రెస్క్యూ బృందం మంగళవారం ఉదయం కాలువలో గాలించగా, జములమ్మ రిజర్వాయర్ వద్ద అతడి మృతదేహం లభించడంతో, కుటుంబ సభ్యులకు అప్పగించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో అగ్నిమాపక అధికారి రాకేశ్, సిబ్బంది లక్ష్మన్న నాయుడు, రవిప్రకాష్, సందీప్ పాల్గొన్నారు.

## అన్నాదమ్ముళ్ల మధ్య ఘర్షణ

» పలువురిపై కేసు నమోదు

నవాబ్‌పేట, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : ఆస్తి వాటాల పంపకంలో వివాదం అన్నాదమ్ముళ్ల మధ్య ఘర్షణకు దారితీసింది. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలంలోని చౌడూరు గ్రామంలో జరిగిన ఈ సంఘటనపై ఎస్‌ఐ విక్రం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చంద్రశేఖరయ్యకు 5గురు కుమారులున్నారు. వారికి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 146, 147, 340, 341లలో 20 ఎకరాల పొలం ఉంది. కొంత కాలం క్రితం అయన చనిపోయాడు. ఆయన పేరున ఉన్న భూమిని కుమారులందరూ సమానంగా పంచుకోవాల్సి ఉంది. కానీ పెద్ద కొడుకు శివకుమార్ సర్వే నెంబర్‌లోని 146లో వున్న 4 ఎకరాల భుమిని తన పేరున పట్టా చేయించుకున్నాడు. దీంతో మిగిలిన నలుగురు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ఆ సమయంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. చివరిపై ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంతో శివకుమార్‌తో పాటు, అతడి అనుచరులపై సోదరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

కోడేరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, కోడేరు మండల పరిధిలోని మైలారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ జగదీశ్వర్ తెలిపారు. పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం గ్రామానికి బోయ రామకృష్ణ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 5,200, సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

» పలువురికి గాయాలు


కావలి రాములు ఫైల్

పెద్దకొత్తపల్లి/ పెబ్బేరు/ వంగూరు/ భూత్పూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. బాధిత కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలంలోని చెన్నపురావుపల్లికి చెందిన కావలి రాములు (58) అనే వ్యక్తి మంగళవారం రాత్రి గ్రామంలోని 167వ నెంబర్ జాతీయ రహదారిని దాటుతుండగా, కొల్లాపూర్ నుంచి పెద్దకొత్తపల్లి వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొన్నది. ప్రమాదం లో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య లలిత, ముగ్గురు కుమారులు ఉన్నారు.

**రెండు బైక్‌లు ఢీకొని..**

వనపర్తి జిల్లా, పెబ్బేరు పెబ్బేరు మున్సిపాలిటీ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పెబ్బేరు మండలంలోని ఏటిగడ్డ శాగాపూర్ గ్రామానికి చెందిన బోయ రాజు, కొండన్నలు ద్విచక్రవాహనంపై పెబ్బేరు నుంచి శాగపూర్‌కు జాతీయ రహదారిపై రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు. అదే సమయంలో హన్వాడ మండలం, చిన్నదర్పల్లి గ్రామానికి చెందిన నాగేశ్ ద్విచక్రవాహనంపై పెబ్బేరుకు బస్తున్నాడు. రెండు వాహనాలు జాతీయ రహదారిపై ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఎదురెదురుగా వస్తూ ఢీకొన్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురినీ అంబులెన్స్‌లో వనపర్తికి తరలించారు. వైద్యుల సూచన మేరకు బోయ రాజు, కొండన్నలను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. నాగేశ్‌ను మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

**ఇసుక టిప్పర్ ఢీ కొని...**

నాగర్‌కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని పోతారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఇసుక టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి గాయపడ్డాడు. ఉల్పర మాజీ ఉప సర్పంచ్ సహదేవ్, మరో వ్యక్తితో కలిసి మంగళవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై జాజాల నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. పోతారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ ఢీకొనడంతో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారు ట్రాక్టర్ డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫోన్ చేయడంతో ఏఎస్‌ఐ ముజీఫ్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

**బైక్, కంటైనర్ ఢీకొని..**

మహబూబ్‌నగర్ జిల్లా, భూత్పూర్ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పోతులమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని గోపన్నపల్లి గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి (38) మంగళవారం రాత్రి బైక్‌పై గోపన్నపల్లి నుంచి భూత్పూర్‌కు వెళ్తూ.. పోతులమడుగు స్టేజీ దగ్గర యూ టర్న్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కంటైనర్ వేగంగా బైక్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నవీన్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు వృత్తి రీత్యా ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రసాయన ద్రావణం తాగి మేకల మృతి


జంగంరెడ్డి పల్లిలో మృతి చెందిన మేకలను పరిశీలిస్తున్న అధికారులు

గండీడ్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : ఆయిల్‌పామ్ తోటలో పిచికారి చేసేందుకు సిద్ధం చేసిన రసాయన ద్రావణాన్ని తాగి 13 మేకలు మృతి చెందాయి. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా, గండీడు మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లి గ్రామ శివారులో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి ఆయిల్‌పామ్ తోటలో గుట్ట కేశవులు అనే వ్యక్తి కొద్ది రోజులుగా పని చేస్తున్నాడు. తోట పనితో పాటు మేకలను పెంచుకుంటున్నాడు. మంగళవారం తోటలో పిచికారి చేసేందుకు ఒక డ్రమ్‌లో రసాయన ద్రావణాన్ని సిద్ధం చేశాడు. అతడు పెంచుకున్న మేకలు ఆ ద్రావణాన్ని తాగాయి. దీంతో 13 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఆదేశం మేరకు ఆర్ఐ యాసిన్ తోటకు చేరుకొని పంచనామా చేశారు. పశువైద్య శాల సిబ్బంది కూడా మృతి చెందిన మేకలను పరిశీలించారు.

# ఎర్ర బారిన తెల్లబంగారం


నల్లరేగడి భూముల్లో అధిక తేమతో చనిపోతున్న పత్తి మొక్కలు

» నల్లరేగడి నేలలో ఎదగని పత్తి మొక్కలు

» ఆందోళన చెందుతున్న అన్నదాతలు

తాడూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : తెల్లబంగారంగా చెప్పుకునే పత్తి పంటలు దెబ్బతింటున్నాయి. ప్రధానంగా నాగర్‌కర్నూల్ జిల్లా, తాడూరు మండలంలోని గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. స్థానిక రైతులు పత్తి విత్తనాలు వేసి దాదాపు 60 - 70 రోజులు అవుతోంది. ప్రస్తుతం మొలకలు ఎదిగి కాయ గూడదశలో ఉంది. ఈ తరుణంలో కొంత వ్యవధి తర్వాత వర్షాలు కురవడంతో అధిక తేమతో పత్తి మొలకలు ఎర్రబారుతున్నాయి. ఎర్ర, గలుసు నేలల్లో పత్తి పంటకు పరిస్థితి అనుకూలిస్తోంది. కానీ నల్లరేగడి, ఇసుక నేలల్లో వేసిన పత్తి పంట దెబ్బతింటోంది. ఆ నేలలో తేమ అధికమై పత్తి మొక్కలు ఎర్రబారుతున్నాయి. మరికొన్ని మొక్కలు చనిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గూడలు వచ్చే సమయం ఆసన్నమైనప్పటికీ, ప్రస్తుత వాతావరణంలో మొక్కలు ఎదగడం లేదు.

**మండలంలో 22,511 ఎకరాల్లో పత్తి సాగు**

తాడూరు మండల కేంద్రంతో పాటు, మండలంలోని 24 గ్రామపంచాయతీల పరిధిలో ఈ ఏడాది 22,511 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. గతేడాది 9,862 మంది రైతులు, 20,638 ఎకరాల్లో పత్తి పంటను వేశారు. గత ఏడాదితో పోల్చితే సాగు విస్తీర్ణం 2 వేల ఎకరాలకు పైగా పెరిగింది.

వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి ఇంకా పంటల వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించి, కాపాడుకునేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలని రైతులు కోరుతున్నారు. పూర్తిగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**నల్ల రేగడి నేలల్లో ఇబ్బందే**

ఇటీవల కురిసిన వర్షాలతో ఎర్రరేగడి భూముల్లో సాగు చేసిన పత్తి పంటకు కొంత మేలు జరిగింది. కానీ నల్లరేగడి భూమిలో సాగు చేసిన పంటకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. నేలలో తేమ అధికం కావడంతో మొక్కల్లో ఎదుగుదల నిలిచిపోయింది.

తాడూరు మండలంలోని యాదిరెడ్డిపల్లి, సిర్సవాడ, తాడూరు, పర్వతాయి పల్లి, పాపగల్ గ్రామాల్లోని నల్లభూముల్లో ఈ పరిస్థితి నెలకొంది. పొలాల్లో నీరు నిల్వకుండా బయటకు వెళ్లేలా చూసుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పైపాటుగా మందులు పిచికారి చేస్తే ఈ సమస్య నుంచి బయటపడే అవకాశం ఉంది.

- సందీప్‌కుమార్‌రెడ్డి,
మండల వ్యవసాయ శాఖ అధికారి

**అపార నష్టం వాటిల్లింది**

ఇటీవల కురిసిన వర్షాలతో నల్ల రేగడి భూముల్లో సాగు చేసిన పత్తి పంటకు నష్టం వాటిల్లింది. నిరంతరాయంగా కురిసన వర్షాలతో భూమిపై పాకర ఏర్పడింది. పొలంలో నీళ్ల నిలిచిపోవడంతో కొంత మేర పత్తి మొక్కలు చనిపోయాయి. మిగ తా పంట మొ త్తం పసుపు, ఎరుపు రంగు లోకి మారి, ఎ దుగు దల నిలిచి పోయింది.



- వెంకటేశ్వర్ రెడ్డి, సిర్సవాడ

## రేపటి నుంచి 11వ తేదీ వరకు అదనపు బస్సు సర్వీసులు

మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈ నెల 8, 9, 10 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు అదనపు బస్సు సర్వీసులు నడుపనున్నట్లు రీజినల్ మేనేజర్ సంతోష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న వరలక్ష్మీ వ్రతాలు, 9న రాఖీ పర్వదినం 10వ తేదీన ఆదివారం కావడంతో వరుస సెలవులు వస్తున్నాయని, ఈ సందర్భంగా ప్రయణికుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

7 నుంచి 9వ తేదీ వరకు 245 అదనపు బస్సు ట్రిప్పులను హైదరాబాద్ నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు నడుపనుందని తెలిపారు. 9వ తేదీ నుంచి 11 తేదీ వరకు 155 అదనపు ట్రిప్పులు హైదరాబాద్ వైపు నడుపనున్న ట్లు పేర్కొన్నారు.

ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఎంజీబీఎస్, ఆరాంఘర్, సంతోష్‌నగర్, గచ్చిబౌలితో పాటు, ఉమ్మడి జిల్లాలోని వివిధ బస్ స్టేషన్‌లలో ప్రయాణికుల సేవ కోసం అదనపు వాలంటీర్లు, తాగునీరు, షెల్టర్లు, కూర్చోవడానికి వసతి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికీ ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులు అడిగినంత యూరియా ఇవ్వాలి

» ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

పాలమూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : సాగు అవసరాలకు అనుగుణంగా రైతులు అడిగినంత యూరియా ఇవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. కొరత నెపంతో ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియానే ఇవ్వడం సరికాదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈనెల 25, 26వ తేదీల్లో నిర్వహించనున్న ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయూకేఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాలకు అవసరమైనంత మేర ఎరువులను సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పాలమూరు ప్రాజెక్టును నేటికి పూర్తి చేయకపోవడం, నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో జాప్యం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన అన్ని హామీలను అమలు చేయాలన్నారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతూ 16 రాష్ట్రాల్లో శాఖలను కలిగి ఉన్న ఏఐయూకేఎస్ రాష్ట్ర మహాసభలను జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

సమావేశంలో ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణ, టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హన్మేష్, సీ.హెచ్.రాంచందర్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి బి.రాము, సీ. వెంకటేశ్, ఎవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ, సాంబశివుడు, ఆర్.ఆర్ మణ్యం, సీతారాం, బాలస్వామి, బాలు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధికి అలుపెరగని పోరాటం

» సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

» జడ్చర్లలో ప్రారంభమైన సీపీఐ జిల్లా మహసభలు



జడ్చర్లలో నిర్వహించిన జిల్లా మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా సమగ్రాభివృద్ధికి అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మునిసిపాలిటీలోని గౌడఫంక్షన్‌హాల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీపీఐ జిల్లా 23వ మహాసభలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా నిర్వహించిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పోరాటాల ఫలితంగా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జిల్లాలో మితి మీరిన కాలుష్యంపై పరిశ్రమల యాజమాన్యాలపై, ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి, సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల సాధనకు, అసంపూర్తిగా పనుల పూర్తికి సంవత్సరాల తరబడి పోరాడినట్లు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో పోటీ చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకుముందు పట్టణంలోని చంద్రాగార్డెన్స్ నుంచి సభాస్థలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఫయాజ్, జడ్చర్ల మండల కార్యదర్శి భాగి కృష్ణయాదవ్, నాయకులు బాలనరసింహులు, పరమేశ్‌గౌడ్, కొండపల్లిరాము, సురేశ్, అల్వాల్, గోవర్ధన్, రాజు, భార్గవి, మహేశ్, నరసింహ పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

» యూనిసెఫ్ ప్రతినిధి బృందం సూచన

» గట్టులోని అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన


గట్టు అంగన్వాడీ కేంద్రంలో పలు విషయాలపై ఆరా తీస్తున్న యూనిసెఫ్ బృందం

గట్టు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని యూనిసెఫ్ ప్రతినిధి బృందం సూచించింది. బృందం సభ్యులు మంగళవారం జోగుళాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమయ్యారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. పోషకాహార లోపాలను ఎలా గుర్తిస్తారని అడిగారు. గృహ సందర్శనతో పాటు పౌష్టిక ఆహారం పంపిణీపై ఆరా తీశారు. పోషకాహార లోపంతో జరిగే అనర్థాలను యూనిసెఫ్ బృందానికి వివరించారు. చిన్నారులకు బాలామృతం ఎంతవరకు ఉపయోగపడుతోందన్న వివరాలతో పాటు, బరువు, ఎత్తులను కొలిచే పద్ధతిని వారికి వివరించారు. అనంతరం కేంద్రంలోని వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధులు మేరీ క్లాడ్, ఇండియన్ న్యూట్రిషన్ చీఫ్, న్యూట్రిషన్ స్పెషలిస్టు సమీర్ మాణిక్‌రావ్ పవర్, ఖ్యాతి తివారి, ఫీల్డ్ ఆఫీసర్ సీ మాకుమార్, న్యూట్రిషన్ అధికారి రిషా దేశాయ్, స్టేట్ కన్సల్టెంట్ నర్సింహారావు, డిడబ్ల్యూవో సునంద, శ్రుతి, శిరీష, సురేశ్, సీడీ పీవో హేమలత, సూపర్‌వైజర్లు సంధ్యారాణి, యామిని, డీపీఎం అన్నపూర్ణ, ఇన్‌చార్జి ఏపీఎం జయకర్, సీసీలు పాల్గొన్నారు.

## పీయూలో అధికారుల నియామకం


నియమాక పత్రాలు అందిస్తున్న వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ పూస రమేశ్‌బాబు, అధికారులు

పాలమూరు యూనివర్సిటీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : పాలమూరు యూనివర్సిటీలోని పలు విభాగాలకు అధికారులను నియమించారు. లైబ్రరీ కోఆర్డినేటర్‌గా డాక్టర్ జయనాయక్, లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ భూమయ్య, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ గౌస్‌మో హినొద్దిన్, పీఆర్‌వోగా డాక్టర్ గాలెన్న, అకాడమిక్ ఆడిట్‌సెల్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ రవి కుమార్ నియమితులయ్యారు. పీయూ పరిపాలన భవనంలోని వీసీ చాంబర్‌లో మంగళవారం వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేశ్‌బాబులు వారికి నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్‌సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్రకిరణ్, ప్రిన్సిపాల్స్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో పతకాలు సాధించాలి

» ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్


యోగా క్రీడాకారిణులతో ఒలంపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్, డీవైఎస్‌వో శ్రీనివాస్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించాలని ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్ ఆకాంక్షించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 7, 8 తేదీల్లో నిర్వహించనున్న 6వ రాష్ట్ర స్థాయి యోగా స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు నందిని, అమరశ్రీ అభిజ్ఞాన్, కావేరి, అంకిత్, సురేఖ, సీనియర్ విభాగంలో వనజారెడ్డి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్టేడియం మైదానంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. పోటీలకు వెళ్తున్న క్రీడాకారులను ఎన్‌పీ వెంకటేశ్, డీవైఎస్‌వో శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యద ర్శి సాయికుమార్, కోశాధికారి యూ. సురేశ్, ఆయూష్ డిపార్ట్‌మెంట్ అధికారి ఫయాం, డాక్టర్ రజిని పాల్గొన్నారు.

## ఆర్‌ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మన్ననూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని మన్ననూరు గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్‌ఐటీఐ)లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 6 నుంచి 28వ తేదీ వరకు ఐటీఐ తెలంగాణ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిట్టర్, కోపా, ఎలక్ట్రీషియన్, మోటార్ వెహికిల్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ (సివిల్)తో పాటుగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు, కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఎస్‌ఎస్‌సీ మెమో, బోనఫైడ్, బదిలీ సర్టిఫికెట్, పాసుపోర్టు సైజ్ ఫొటోతో ఆన్‌లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అందుకు మొబైల్ ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ వాడాలని కోరారు. మొదటి, రెండవ విడతల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు, మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బుధవారం నుంచి ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు దరఖాస్తు దారులు ఐటీఐలో రిపోర్టు చేయాలని సూచించారు. అదే రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు ధ్రువపత్రాలను పరిశీలించి ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు రిజిస్ట్రేషన్ కాపీతో పాటు, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను ఇంటర్వ్యూకు తీసుకురావాలని సూచించారు.

## ఆలేరు విద్యార్థినుల ప్రతిభ

» రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు మహాలక్ష్మి, బిందుశ్రీతో ఉపాధ్యాయులు

తెలకపల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండల పరిధిలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గత నెల 20 తేదీన నిర్వహించిన ఎంపిక పోటీల్లో 7వ తరగతి విద్యార్థిని ఏ మహాలక్ష్మి అండర్-12 లాంగ్ జంప్‌లో, బీ బిందుశ్రీ జావెలిన్‌త్రోలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 7వ తేదీన జనగామ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనను న్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. నరహరి, ఫిజికల్ డైరెక్టర్ ఎ.బాలయ్య తెలిపారు. వారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అమృతమ్మ అభినందించారు.

ఇంటర్వ్యూ..

## తాగి వాహనాలు నడపొద్దు

- మురళి, ఎస్ఐ, కోదండాపురం



ఎర్రవల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోదండాపురం ఎస్ఐ మురళి అన్నారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాట్లాడారు.

**పెట్రోలింగ్ ప్రతీ రోజు నిర్వహిస్తున్నారా?**

స్టేషన్ పరిధిలో ప్రతీరోజు ఇద్దరు కానిస్టేబుళ్లతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. తనతో పాటు సిబ్బంది గస్తీ నిర్వహిస్తారు. అలాగే జాతీయ రహదారిపై రాత్రివేళ వాహనాలను పర్యవేక్షిస్తారు.

**చోరీలు జరగకుండా దృష్టి పెట్టారా?**

స్టేషన్ పరిధిలో చోరీలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ నిఘా పెంచాం. అనుమానిత వ్యక్తుల విషయంలో పూర్తివివరాలు ఆరా తీస్తున్నాం. చోరీల నియంత్రణకు కృషి చేస్తున్నాం.

**బెల్ట్‌షాపుల నియంత్రణకు చర్యలు చేపట్టారా?**

మండలంలో ఇటీవల బెల్ట్‌షాపులపై దృష్టి సారించాం. ఇక నుంచి గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే, కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, కేసులు నమోదు చేస్తాం.

న్యూస్ బాక్స్

### ప్రతీ చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

ఇటిక్యాల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): నులిపురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొని ప్రతీ చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసే విధంగా కృషిచేయాలని వైద్యసిబ్బంది నాగమ్మ, శేఖర్ వైద్యసిబ్బందికి సూచించారు. మంగళవారం ఇటిక్యాల పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశాలతో సమావేశం నిర్వహించారు. ఆగస్టు 11నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో ఏడాది వయస్సు నుంచి 19ఏళ్లలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని చెప్పారు. ప్రతీ మంగళ, శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

### భక్తిశ్రద్ధలతో సహస్రనామ కుంకుమార్చన



సరస్వతీ అమ్మవారికి కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

ఉండవల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఉండవల్లిలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో వెలసిన సరస్వతీ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కర్నూలు జిల్లా నుంచి వచ్చిన శ్రీమాత సత్సంగ గ్రూప్‌కు చెందిన దాదాపు 30మంది మహిళలు, నలుగురు మహిళా పండితుల ఆధ్వర్యంలో శ్రీలలితాదేవికి సహస్రనామాలతో కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, మహామంగళ హారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వామి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి దామోదర్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



సురేష్ భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

వడ్డేపల్లి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మృతిచెందిన శాంతినగర్ పట్టణానికి చెందిన సురేశ్ కుటుంబానికి కాకతీయ సేవా సంఘం సభ్యులు అండగా నిలిచారు. శాంతినగర్ పట్టణానికి చెందిన సుఖవాసి సురేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాకతీయ సేవా సంఘం సభ్యులు దాతల తరపున మంగళవారం స్థానిక సీతారాముల ఆలయంలో మృతుడి భార్య బిందుకు రూ.1.60,000 నగదు అందజేశారు. కార్యక్రమంలో సబినేని వెంకటనారాయణ, రాంబాబు, సీతయ్య, వెంకటరమణ, రమేశ్, రాఘవేంద్ర, రాజేశ్, రంగారావు, రఘుబాబు, శ్రీకాంత్, మహేశ్ తదితరులు ఉన్నారు.

### అయిజలో..

అయిజ టౌన్: అయిజలోని మాలపేటకు చెందిన చాకలి నాగరాజు(43) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అయిజ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలి

● గంజిపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సంతోష్



గంజిపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి, ఎత్తు, బరువును నమోదు చేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గంజిపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతులకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలలకు మంచి విద్యను అందించి వారి పునాదులు మరింత బలోపేతం చేయాలన్నారు. డేటా నమోదు కోసం ఉపయోగిస్తున్న మొబైల్ యాప్‌ను తనిఖీ చేసి సమాచారం నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాలన్నారు. పిల్లల్లో సామ్, మ్యామ్ లాంటి పోషకాహార లోపాలు ఏర్పడకుండా వారికి సమతుల్యమైన పోషణ అందించి, ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. పోషన్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్యంపై పర్యవేక్షణ కొనసాగిస్తూ, వారికి అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, మంచి ఆహారం, పరిశుభ్రత, అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజియా, లక్ష్మి ఉన్నారు.

### జిల్లా క్రీడాకారులకు అభినందనలు

గద్వాల అర్బన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరచిన జిల్లా క్రీడాకారులను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అభినందించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం పట్టణంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా క్రీడాకారులు అబ్దుల్‌కరీం బాషా, నవీన్ అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాట్లాడిన అదనపు కలెక్టర్, జిల్లాకు అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయిలో మెడల్స్ తేవడం గర్వకారణమని, అలాగే జాతీయస్థాయిలో కూడా ప్రతిభ చాటాలని జిల్లా క్రీడాకారులను అభినందించారు. కాగా, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 3న జరిగిన 11వ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో జోగుళాంబ గద్వాల జిల్లా క్రీడాకారులు పాల్గొని సత్తాచాటారు. పోటీల్లో భాగంగా ఐదు కిలోమీటర్ల వాక్ రేస్‌లో అబ్దుల్ కరీంబాషా సిల్వర్ మెడల్, మూడువేల మీటర్ పరుగు పందెంలో నవీన్‌లు సిల్వర్ మెడ్‌లు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బీసన్న తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సతీష్, వైస్ ప్రెసిడెంట్ నాగేష్‌బాబు, ఆర్గనైజేషన్ సెక్రటరీ అంజి ఉన్నారు.

### యూనిసెఫ్ సూచనల మేరకు చర్యలు : కలెక్టర్

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): బాలల సంక్షేమం కోసం యూనిసెఫ్ బృందం చేసిన సూచనలు పాటిస్తూ వాటిని మెరుగుపర్చేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడీవోసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో యూనిసెఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. గట్టు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రైమరీ సబ్‌సెంటర్‌ను సందర్శించి ఔషధ సరఫరా, పోషకాహార పంపిణీ, వైద్యసేవల అమలును యూనిసెఫ్ బృందం పరిశీలించి, ఆ అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనిసెఫ్ బృందం చేసిన సూచనలను పాటించి, వాటి ఆధారంగా జిల్లాస్థాయిలో అందించే సేవల నాణ్యతను మెరుగుపరిచే దిశగా సమగ్ర చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో పోషకాహార సేవలు పొందడంలో విఫలమైనా, స్పందించని చిన్నారులు, ఎదుగుదల లోపాలను గుర్తించి తగినచర్యలు తీసుకొని, వారిని ఆరోగ్యంగా తయారు చేసే దిశగా కృషి చేస్తామన్నారు. చిన్నారుల పోషణ లోపాలను నివారించేందుకు అన్నివైపులా చర్యలే తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా సంక్షేమాధికారి సునంద, డీపీవో నాగేంద్రం, డీఎంహెచ్‌వో సిద్దప్ప, యూనిసెఫ్ సభ్యులు ఉన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి




కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 21మంది ఆడపడుచులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రూ. 1,00,116 ఒక్కొక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్యాణలక్ష్మి పథకం పెళ్లిలకు కానుకగా ఈ నగదును అందించడం జరుగుతుందన్నారు. పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఒక వరమన్నారు. మీరందరి ఆశీర్వాదంతో రెండోసారి ఎమ్మెల్యే గెలుపొందడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలకు మేలు చేయాలని, అభివృద్ధిని కొనసాగించాలని, సంక్షేమ పథకాలు మీ అందరికీ అందించాలనే లక్ష్యంతో ఉన్నానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్‌చైర్మన్ కుర్వ హనుమంతు, సీనియర్ నాయకులు, నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## కక్షసాధింపు చర్యలో భాగమే కాళేశ్వరం నివేదిక

● బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బాసు హనుమంతునాయుడు

● పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షించిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బాసు హనుమంతునాయుడు అన్నారు. మంగళవారం హైదరాబాద్ కేంద్ర, కార్యాలయ తెలంగాణ నుంచి కాళేశ్వరంపై అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయక కాం గ్రెస్ పార్టీ చేస్తున్న కాలయాపనపై మాజీ మం త్రి హరీశ్‌రావు మీడియా ద్వారా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాసుహనుమంతునాయుడు వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేష న్‌లో హరీశ్‌రావు కుండబద్ధలు కొట్టారన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క పనికూడా పూర్తిచేయలేదన్నారు. కేసీఆర్ కేవలం మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి చరిత్రలో నిలిచారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చక్రధర్‌రావు, రాఘవేంద్రరెడ్డి, అంగడి బస్వరాజు, పటేల్ జనార్దన్‌రెడ్డి, అతికూర్ రహెమాన్, మోనేష్, బీచుపల్లి, గంజిపేట రాజు, కుర్వ పల్లయ్య, టవర్ మక్బూల్, వెంకటేష్‌నాయుడు, కామేశ్, శ్రీరాములు ఉన్నారు.



మాజీమంత్రి హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షిస్తున్న గద్వాల బీఆర్ఎస్ నాయకులు

### భూ కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

▸▸ దవాఖాన భూమిని ఆక్రమించిన మాజీ ప్రజాప్రతినిధి



చిన్నచింతరేవుల గ్రామంలో కబ్జాకు గురైన స్థలం

ధరూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలం చిన్నచింతరేవుల గ్రామంలో గత 30ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన బీమ్‌సేన్‌రావుకు తన సర్వే నెంబర్ 680లో గల ఒక ఎకరాల పది గుంటల భూమిని గ్రామానికి చెందిన వ్యక్తులకు విక్రయించారు. కాగా, అప్పట్లో ఆ సర్వే నెంబర్‌లో గల పది గుంటల భూమిని గ్రామానికి సంబంధించి హోమియోపతి దవాఖాన కోసం 1990లో దానంగా ఇచ్చారు. అనంతరం కొనుగోలుదారులు మరో ఇద్దరికి భూమిని విక్రయించారు. దీంతో గద్వాలకు చెందిన ఒక మాజీ ప్రజాప్రతినిధి ఒక ఎకరా పది గుంటల భూమిని కొనుగోలు చేసి ప్లాట్లను ఏర్పాటు చేశారు. వెంచర్ పక్కనే ఉన్న మరో పది గుంటల భూమిని సైతం ఆక్రమించి కబ్జా చేసినట్లు గ్రామస్థులు సోమవారం కలెక్ట ర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రా మానికి సంబంధించి హోమియోపతి దవాఖాన కోసం దానంగా ఇచ్చిన భూమిని విక్రయించేందుకు యత్నిస్తున్నారని తెలిపారు.

### ప్రజలకు మెరుగైన వైద్యం

అలంపూరు చౌరస్తా, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మహ్మద్ సిరాజ్ అన్నారు. మంగళవారం ఆయన అలంపూరు చౌరస్తాలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. రీజినల్ మెడికల్ ఆఫీసర్ పీ.అమీర్‌తో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆసుపత్రిని వినియోగంలోకి తెచ్చారని, దీనిని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పాఠశాలను సందర్శించిన యునెస్కో ప్రతినిధి

ధరూరు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం యునెస్కో ప్రతినిధి సైదులు సందర్శించారు. మరుగుదొడ్ల నిర్వహణ, వాటి పరిశుభ్రత, తాగునీటి వసతి, తడి, పొడి, బర్నింగ్ వ్యర్థాల నిర్వహణ, తరగతి గదుల్లో శుభ్రత, ఓవర్‌హెడ్ ట్యాంక్ క్లీనింగ్‌ను పరిశీలించారు. అలాగే వంటగది, భోజనం నాణ్యత, విద్యార్థులు దుస్తులు ఉతికే ప్రాంతాన్ని పరిశీలించారు. వివిధ అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, సీఆర్పీ నర్సింహులు ఉన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

▸▸ అవగాహన కల్పించిన షీటీమ్ ఇన్‌చార్జి తేజస్విని



గోనుపాడు గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న షీ టీం ఇన్‌చార్జి తేజస్విని

గద్వాల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని షీటీఎం ఇన్‌చార్జి తేజస్విని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోనుపాడు కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం నుంచి ఎలా రక్షణ పొందవచ్చు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, పోక్సో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై వారికి అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ భవిష్యత్ లక్ష్యాలను చేరాలని సూచించారు. అపరిచితుల వ్యక్తుల ఫోన్‌కాల్స్ నమ్మవద్దని సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. అత్యాశకుపోయి సైబర్ క్రైయిమ్, ఆన్‌లైన్ మోసాలు,లోన్ యాప్స్‌కు తల్లిదండ్రులు గురిఅవుతున్నారని వారికి వివరించాల్సిన బాధ్యత మీదేనని విద్యార్థులకు వివరించారు. షీటీం సెల్ నెం 8712670312లకు లేదంటే 100కు కాల్ చేయాలని సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీదేవి, టీమ్ సభ్యులు శేషన్న, లోకేశ్వరి, హన్మంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతులు కల్పిస్తాం.. విద్యార్థుల సంఖ్య పెంచాలి

▸▸ ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్

మానవపాడు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కళాశాల సంఖ్యకు అనుగుణంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల చేరికలు చూడాలని దీనికి అధ్యాపకులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కళాశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఇంటర్‌బోర్డు చూసుకుంటుందని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జీవీ ధర్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల భవనం, పరిసరాలు, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ల్యాబ్‌లు తదితర విషయాలను పరిశీలించారు. కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, తప్పనిసరిగా విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. త్వరలో కళాశాల ప్రహరీ కోసం నిధులు విడుదలవుతాయని, కళాశాల సమస్యలపై ఉన్నతాధికారులతో చర్చిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా నోడల్ ఆఫీసర్ హృదయరాజు, ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం



చెక్కులను అందిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల క్రైం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యం కారణంగా మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎస్పీ శ్రీనివాసరావు కార్పస్ ఫండ్, విడో పెన్షన్ చెక్‌లను అందజేశారు. సాయుధ దళ పోలీస్ కార్యాలయంలో ఏఆర్‌పీసీగా విధులు నిర్వహిస్తున్న యు.శ్రీనివాసులు 2020లో కోవిడ్ కారణంగా మరణించగా కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ కింద రూ.49,800, విడో పెన్షన్ కింద రూ.10వేల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో సతీశ్, సూపరింటెండెంట్ నాగమణి, మరణించిన శ్రీనివాస్ భార్య స్వాతి ఉన్నారు.

## ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ మొబైల్ వ్యాన్ ప్రారంభం

గద్వాల క్రైం, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యానును ఎస్పీ శ్రీనివాసరావు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్‌గా పనిచేస్తుందన్నారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయాప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలైన ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనాలు, ఇతర ఆధారాలు సేకరించి ప్రాథమిక విశ్లేషణ చేసే ఈవాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైందన్నారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటేశ్, క్లూస్ టీం ఇన్‌చార్జి ఎస్ఐలు షకూర్, స్వాతి, సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

● అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్-2025 సీజన్ త్వ రలో ప్రారంభం కానునందన కొనుగో లు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఖరీఫ్- 2025 సీజక్‌కు సంబంధించి వరి ధా న్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న అవసరమైన పరికరాలు ప్రతిపాదనలపై సంబంధిత అధికారులు, మా ర్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల లో టార్పాలిన్స్, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, ప్యాడీ క్లీనర్లు, ప్యాడీడ్రయర్లు, ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు, క్యాలిపోర్స్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన పరికరాల వివరాలను రెండ్రోజుల్లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించనున్న కనీస మద్దతు ధరలపై స్పష్టమైన అవగాహన ఏఈవోల ద్వారా కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ, డీఎస్‌వో స్వామికుమార్, పౌర సరఫరా జిల్లా మేనేజర్ విమల, సంబంధిత అధికారులు ఉన్నారు.


## పబ్లిక్ స్థలాన్ని పరిశీలించిన కమిషనర్

గద్వాలటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆరవ వార్డు పరిధిలో ఐడీఎస్ఎంటీ కాలనీలో పబ్లిక్ స్థలాన్ని మునిసిపల్ కమిషనర్ దశరథ్ మంగళవారం పరిశీలించారు. ఐడీఎస్ఎంటీ కాలనీలోని పది శాతం పబ్లిక్ స్థలంలో కొంతమంది అక్రమంగా గుడిసెలు నిర్మించుకున్నారని, స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలంటూ కాలనీవాసులు గతంలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఇటీవల స్పందించిన అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించిన నేపథ్యంలో కమిషనర్ వార్డు పర్యటకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా కమిషనర్‌ను కలసిన కాలనీ అభివృద్ధి కమిటీ బాధ్యులు స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది గుడిసెలు వేసుకున్నారని వివరించారు. మరికొందరు షెడ్లను నిర్మించి ఖాళీగా వదిలి వేయడంతో కంపచెట్లు, పిచ్చిమొక్కలు వేయడం వల్ల పాముల బెడద పెరిగిందని కమిషనర్ దృష్టికి తెచ్చారు. పదిశాతం స్థలాల కబ్జా జరిగితే చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎలాంటి నోటీసులు లేకుండా గుడిసెలు, షెడ్లు ఉన్నా తొలగిస్తామని కాలనీవాసులకు తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన వారిలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డ్రైవర్ నరసింహులు, ఉపాధ్యక్షులు హనుమంతు, టి.నరసింహులు, సభ్యులు చిరుముదిరాజ్, చెన్నకేశవులు, ఉషకుమార్ ఉన్నారు.

## సమస్యలపై మండలాల్లో బైక్ ర్యాలీలు

▸▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6, 7, 8తేదీల్లో అన్ని మండలాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. మంగళవారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందిస్తామన్నారు. 9, 10 తేదీల్లో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా అన్ని మోర్చాలు 24గంటలు ఒక మండలంలో ఉండి స్థానికంగా ఉన్న సమస్యలపై విద్యావంతులతో చర్చించి పరిష్కరించే విధంగా చూస్తారని తెలిపారు. సమావేశంలో మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, మండలాల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, శ్రీపాదరెడ్డి, శ్రీనివాసులు, నాయకులు బల్గెర శివారెడ్డి, మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మణ్ ఉన్నారు.

### కేంద్రం నిధులతోనే అభివృద్ధి

కేటీదొడ్డి : కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు అందిస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీపాదరెడ్డి, బూత్ అధ్యక్షుడు వీరేశ్ ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్‌మెంబర్ అన్నిరెడ్డి, భీమిరెడ్డి, సూర్యకాంతరెడ్డి, సాయన్న, వీరేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

కేటీదొడ్డి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని, అంతకంటే ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు తప్పవని వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీత లక్ష్మీ అన్నారు. మంగళవారం కేటీదొడ్డిలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. గ్రౌండ్‌స్టాక్ ఇతరస్టాక్‌ల మధ్య వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

గద్వాల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని వీరాపురంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను మంగళవారం గద్వాల మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, మెనూ పాటించడం లేదనే ఫిర్యాదులు ఉండటంతో ప్రతీ గురుకులాన్ని అధికారులు తనిఖీ చేస్తున్నారు. కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశాల మేరకు గురుకులానికి వెళ్లిన ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో అందుతున్న సౌకర్యాలను పరిశీలించి ప్రిన్సిపాల్ రాజుకు కొన్ని సూచనలు చేశారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ అధికారి పవన్‌కుమార్ ఉన్నారు.